క్లుప్తంగా

మద్యం మత్తులో ప్రమాదాలు తప్పవు



కారంచేడులో తనిఖీలు చేస్తున్న ఎస్‌ఐ ఖాదర్‌బాషా

కారంచేడు: మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రాణాలమీదకి తెచ్చుకోవద్దని ఎస్‌ఐ షేక్ ఖాదర్ బాషా హెచ్చరించారు. బుధవారం కారంచేడు నుంచి కుంకలమర్రు, స్వర్ణ, పర్చూరు వైపు ద్విచక్రవాహనాలపై ప్రయాణిస్తున్న వారిని ఆపి తనిఖీలు చేపట్టారు. డ్రంక్ అంగ్ డ్రైవ్‌లో మొదటి తప్పుగా జరిమానా విధిస్తున్నామని, ఆ తరువారు కోర్టుకు హాజరుపర్చడంతో పాటు, లైసెన్సులు రద్దు చేయించే కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. సుమారు 10 మంది వాహన యజమానులపై ఆయన కేసులు నమోదు చేశారు.

సైబర్ నేరాలతో జాగ్రత్త



కుంకలమర్రులో సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ ఖాదర్‌బాషా

కారంచేడు: నేటి యువతీ, యువకులు సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎస్‌ఐ షేక్ ఖాదర్‌బాషా అన్నారు. బుధవారం కుంకలమర్రు ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 9,10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. బాలికలు ప్రధానంగా మీ ఫొటోలను సోషల్ మీడియాల ద్వారా అప్‌లోడ్ చేసుకునే సమయంలో సైబర్ నేరగాళ్ళ చేతికి చిక్కితే వాటిని మార్ఫింగ్ చేసి అసహ్యకరమైన ఫొటోలుగా మార్చే ప్రమాదముందన్నారు. మీ ఫొటోలను ఎక్కడపడితే అక్కడ అప్‌లోడ్ చేయవద్దన్నారు. సైబర్ నేరాలపై 1930 నంబర్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించవచ్చన్నారు. అలాగే బ్యాడ్ టచ్, గుడ్ టచ్‌లపైన అవగాహన ఉండాలన్నారు. లైసెన్స్‌లు లేకుండా ద్విచక్రవాహనాలపై ప్రయాణించకూడదన్నారు. టీనేజ్‌లో వాహనాలు నడపడం వలన ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. హెచ్‌ఎం బొప్పూడి బాలప్రసాద్, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

11న వార్షికోత్సవం

చీరాల అర్బన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం చీరాల యూనిట్ 28వ వార్షికోత్సవాన్ని సోమవారం స్థానిక పాపరాజుతోటలోని ఎస్‌జే రంగనాయకులు, బాపనమ్మ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు బత్తుల బ్రహ్మారెడ్డి, గోర్పుని శివప్రసాదరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య, విశిష్ట అతిథిగా మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు హాజరవుతారన్నారు. కార్యక్రమానికి ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగులంతా హాజరుకావాలన్నారు.

ఉన్నత లక్ష్యంతో చదవాలి

అద్దంకి: విద్యార్థులు లక్ష్యంతో చదవాలని ఆర్జేడీ జె. పద్మావతి అన్నారు. స్థానిక ప్రకాశం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో మాట్లాడారు. ఇంటర్ చదువు మీ భవిష్యత్తుకు పునాది వేస్తుందని చెప్పారు. ప్రిన్సిపాల్ యు. కోటేశ్వరమ్మ, ప్రకాశం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి. పద్మావతి, అధ్యాపకులు బుచ్చిబాబు, ఆనంద్ బాబు, పద్మావతి పాల్గొన్నారు.

గ్రానైట్ క్వారీల్లో రక్షణలేని ప్రాణాలు

- కార్మికుల భద్రతపై అవగాహన సదస్సు



బల్లికురవలో క్వారీ ప్రమాదంపై కరపత్రం ఆవిష్కరణ

బల్లికురవ: పొట్టచేత పట్టుకుని రాష్ట్రాలు దాటి వలస వచ్చిన కార్మికులకు గ్రానైట్ క్వారీలో రక్షణ లేదని.. ప్రమాదంలో చనిపోయిన మృతుల సంఖ్యను కూడా పూర్తిస్థాయిలో వెల్లడించలేదని సీఐటీయూ నాయకుడు తంగిరాల వెంకటేశ్వర్లు ధ్వజమెత్తారు. ఆదివారం బల్లికురవ సమీపంలో ఈర్లకొండ సత్యకృష్ణ గ్రానైట్ క్వారీలో జరిగిన ఘోర ప్రమాదానికి సంబంధించి బుధవారం బల్లికురవలో కరపత్రం ఆవిష్కరించారు. ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాల్సిన క్వారీ యాజమాన్యం, మైనింగ్, కార్మిక శాఖ లోపాల వల్లే తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ప్రమాదం సంభవించినప్పుడు అయ్యోపాపం అంటున్న అధికారులు ఆ తదుపరి ఎలాంటి చర్యలు చేపట్టడం లేదన్నారు. ఘోర ప్రమాదం సంభవిస్తే మృతుల సంఖ్యను అధికార పార్టీ అండతో 6 గురికే పరిమితం చేశారని.. మరో 6గురి భౌతికకాయాలను అర్ధరాత్రి సమయంలో గుట్టు చప్పుడు కాకుండా టిప్పర్‌లో సుదూర ప్రాంతానికి తరలించారన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలన్నారు. గురువారం బల్లికురవలో కార్మిక సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం భద్రతపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎంవీ ఫౌండేషన్ కోఆర్డినేటర్ హరిహరరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం, ఆటో వర్కర్ల యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

తుది ఘట్టానికి తలవంపు



చిల్ల చెట్లతో నిండిన శ్మశానం



నిలిచిపోయిన షెల్టర్ నిర్మాణం

- ఆక్రమణల చెరలో ఏల్చూరు శ్మశాన వాటికి
- 5 ఎకరాల నుంచి 2 ఎకరాలకు కుంచించుకుపోయిన వైనం
- చిల్ల చెట్లతో దహన సంస్కారాలకు ఆటంకం
- రహదారిలో విస్తరణలో పోనున్న మరికొంత భాగం
- ప్రత్యామ్నాయం చూపాలంటున్న ప్రజలు

సంతమాగులూరు (అద్దంకి): ప్రజల చివరి మజిలీకి కష్టాలు అలముకుంటున్నాయి. పోయేటప్పుడు మిగిలేది ఆరడుగులే అన్న నానుడిని సైతం అక్రమార్కులు అవహేళన చేస్తున్నారు. సంతమాగులూరు మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ అయిన ఏల్చూరు హిందూ శ్మశాన వాటిక ఆక్రమణకు గురవుతోంది. మిగిలిన భూమి చిల్ల చెట్లతో నిండిపోవడంతో మృతదేహాల దహన సంస్కారాలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. నామ్ రహదారి విస్తరణలో శ్మశానంలో కొంత భాగం రోడ్డు నిర్మాణానికి పోనుంది. దీంతో ఫ్లై ఓవర్‌ను నిర్మించాలని.. లేదంటే మరో చోట శ్మశానానికి స్థలం కేటాయించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. కానీ దీనిపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం వెలువర్చలేదు.

15 వేలమంది జనాభా

సంతమాగులూరు మండలం ఏల్చూరు మేజరు గ్రామ పంచాయతీలో 15 వేలమందికి పైగా జనాభా నివశిస్తుంటారు. మేజర్ పంచాయతీగా ఉన్న ఈ గ్రామానికి రాబడి కూడా ఎక్కువే. ఎంతో కాలంగా గ్రామంలో ఏర్పాటు చేసుకున్న హిందూ శ్మశాన వాటికలో ఉన్న శ్మశాన భూమిని కొందరు ఆక్రమించుకోవడం ప్రారంభించారు. ఇది పోను మిగిలిన కాస్త భూమిలో చిల్ల చెట్లు మొలిచి చిట్టడివిగా మారిపోయింది. దీంతో దహనసంస్కారాలు చేయడానికి వచ్చిన బంధువులు, కర్మకాండలు నిర్వహించేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ పలు సామాజిక వర్గాల వారు ఉండటంతో కొందరు తమ సంప్రదాయం ప్రకారం మృతదేహాలను ఖననం చేస్తుంటారు. అయితే ఆక్రమణల ధాటికి ఖనన ప్రక్రియకు ఆటంకం కలుగుతోంది. వర్షాకాలంలో అయితే చెత్తా చెదారాలు కుళ్లి శ్మశాన ప్రాంతం దుర్గంధంగా మారిపోతోంది. దీంతో ఆటు వైపు వెళ్లడానికి కూడా ఎవరూ సాహసించడంలేదు. గతంలో ఐదెకరాల్లో ఉండే శ్మశానం వాటిక నేడు రెండు ఎకరాలకు తగ్గిపోయింది. గ్రామానికి చెందిన ఓ దాత అప్పట్లో శ్మశాన అభివృద్ధికి ముందుకొచ్చారు. దహన సంస్కారాలకు ఆటంకం కలగకుండా ఓ షెడ్డు నిర్మించే నిమిత్తం.. పునాదులు తీసి పిల్లర్ల వరకు నిర్మించారు. కానీ ఆ తరువాత ఏమైందో కానీ నిర్మాణం ముందుకు సాగలేదు.

అధికారం ఇస్తే అన్నింటా అన్యాయమే!



కావూరివారిపాలెంలో మాట్లాడుతున్న నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్



వేటపాలెం: మాట్లాడుతున్న కరణం వెంకటేష్

- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌బాబు

చీరాల: కూటమి నేతల మాటలు విని ప్రజలు ఓటేసి గెలిపిస్తే చివరకు మోసం గ్యారెంటీగా జరుగుతోందని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌బాబు అన్నారు. బుధవారం సాయంత్రం చీరాల మండలం కావూరివారిపాలెంలో బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ కార్యక్రమాలను నిర్వహించారు. వెంకటేష్‌బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు సూపర్ సిక్స్ అనే పథకాలతో ప్రజలను మభ్యపెట్టి ఎన్నికల్లో గెలుపొందిందన్నారు. అనంతరం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో యువత, నిరుద్యోగులు, మహిళలు, రైతులు, బీసీలను ఇలా అన్ని వర్గాలను మోసం చేసిందన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా సుపరిపాలన పేరుతో ప్రజల వద్దకు వెళ్లి అన్ని అమలు చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలను ప్రజలకు అమలు చేసే విధంగా ఆందోళన బాట పడతామన్నారు. పెన్షన్ నగదును పెంపు చేశామని అందించామని గొప్పలు చెప్పుకుంటున్న నేతలు తొలగించిన పెన్షన్ల సంగతి మాట్లాడడం లేదన్నారు. అనంతరం చంద్రబాబు మోసాలను తెలియజేసే క్యూఆర్ కోడ్ కలిగిన పత్రాలను ఆవిష్కరించారు. చీరాల మండల పార్టీ అధ్యక్షులు అద్దంకి రెడ్డి, అక్కల శ్రీనివాసరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఆసాది అంకాలరెడ్డి, కావూరి రమణారెడ్డి, బిట్రా శ్రీనివాసరావు, పి.ధనుంజయ్, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

సంక్షేమ పాలన జగనన్నతోనే సాధ్యం

వేటపాలెం: ప్రజా సంక్షేమ పాలన జగనన్నతోనే సాధ్యమని చీరాల వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అన్నారు. బుధవారం రాత్రి మండలం పరిధిలో దేశాయిపేటలో బాబు షూరిటీ..మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజలకు వివరించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో 99 శాతం వాగ్దానాలను అమలు చేసి దేశంలోనే గొప్ప ముఖ్యమంత్రిగా పేరుగాంచారన్నారు. చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలను నమ్మించి మోసం చేశారన్నారు. ఎన్నికల మేనిఫెస్టో అమలు చేయకుండా మోసం చేస్తున్న ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డు సుబ్బారావు, నలమల దావీద్, బండికళ్ల నరేష్, కరణ లక్ష్మారావు, మద్దులూరి సీతామహాలక్ష్మి, సర్పంచ్ కందేటి రమణ, ఉపసర్పంచ్ దంతం వెంకట సుబ్బారావు, బాలాబత్తిని నర్మదా ప్రశాంతి, ఖాదర్, పృథ్వీ వెంకటేశ్వర్లు, జమ్మి ప్రసాద్‌రెడ్డి, రాఘవరెడ్డి, హాలీసా హెచ్, పాల్గొన్నారు.

మురుగు కాలువ నిర్మాణం ఆపండి

- ఆందోళన చేపట్టిన రామ్‌నగర్ న్యూకాలనీ వాసులు
- పనులు అడ్డగించి.. రోడ్డుపై బైఠాయించి నిరసన



పనులు చేపట్టవద్దని రోడ్డుపై నిరసన వ్యక్తం చేస్తున్న స్థానికులు



పనులు నిలిపివేయాలని డీఈని కోరుతున్న స్థానికులు

చీరాల రూరల్: పట్టణం నుంచి వచ్చే ప్రధాన మురుగుకాలువను రామ్‌నగర్ న్యూకాలనీ మీదుగా కుందేరులో కలిపే కాలువ నిర్మాణం వద్దంటూ స్థానికులు ఆందోళన చేపట్టారు. బుధవారం కాలువ తవ్వేందుకు వచ్చిన జేసీబీలను మున్సిపల్ డీఈ, ఏఈలను అడ్డగించారు. రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎరుకుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర యువత అధ్యక్షుడు మొగిలి ప్రతాప్ సమస్యను మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రెండేళ్ల క్రితం శాంతి నగర్ నుంచి ఐఎల్‌టీడీ కంపెనీ మీదుగా ఈపురుపాలెం స్ట్రయిట్ కట్ కాలువలో కలిపే విధంగా ప్రధాన మురుగు కాలువను తవ్వారని కొంతకాలం జాప్యం తరువాత మళ్లీ పనులు చేపట్టేందుకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ క్రమంలో స్ట్రయిట్‌కట్ కాలువ వరకు మురుగు కాలువను తవ్వకుండా న్యూకాలనీ మీదుగా కుందేరు కాలువలో మురుగునీరు కలిసే విధంగా ప్రణాళికలు రూపొందించారు. అందులో భాగంగా ప్రస్తుతం అధికారులు జేసీబీలను తీసుకొచ్చి పనులు చేపడుతున్నారని చెప్పారు. అయితే కుందేరు కాలువలో నీరు పారుదల లేకపోవడంతో పట్టణంలోని మురుగునీరంతా కుందేరులో నిలిచిపోతుందని తద్వారా దోమలకు ఆవాసాలుగా మారుతాయని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో దుర్గంధం వ్యాపిస్తుందని.. అక్కడ గిరిజనులు, చేనేత కార్మికులైన బీసీలు ఉంటున్నారని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఐఎల్‌టీడీ కంపెనీ నుంచి ఈపురుపాలెం స్ట్రయిట్‌కట్ కాలువలో మురుగుకాలువను తవ్వితే అందరికి ఆమోదయోగ్యంగా ఉంటుందని చెప్పారు. దీనిపై స్పందించిన మున్సిపల్ డీఈ కుందేరులో నీరు పారుదలచేసి.. కాలువను ఈ ప్రాంతంలో తవ్వితే మీకేమి అభ్యంతరం లేదుకదా అని స్థానికులను ప్రశ్నించగా లేదని చెప్పారు.

చేనేతల హామీలు ఏమయ్యాయి?



బీరక సురేంద్ర

వేటపాలెం, చీరాల: గత ఏడాది చేనేత దినోత్సవం రోజున చంద్రబాబు చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలు నేటికీ అమలకు నోచుకోలేదని మాజీ దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర ఒక ప్రకటనలో విమర్శించారు. నాడు చేనేత దినోత్సవాన్ని చీరాల్లో నిర్వహిస్తామని చెప్పి వెంటనే రద్దు చేశారని గుర్తు చేశారు. తరువాత విజయవాడలో నిర్వహించిన సభలో చేనేతలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారని విమర్శించారు. గత ఏడాది చేనేతలకు ఆరోగ్య బీమా పథకం కింది తక్షణమే రూ.10 కోట్లు మంజూరు చేస్తున్నట్లు, త్రిఫ్ట్ ఫండ్ పథకం కింద రూ. 10 కోట్లు ఇస్తామని బాబు ప్రకటించారన్నారు. అలాగే జీఎస్టీ ఎత్తి వేస్తామని, కేంద్రం ఒప్పు కోకపోతే రాష్ట్ర ప్రభుత్వం చేనేతలకు తిరిగి చెల్లిస్తామని దానికి రూ. 67 కోట్లు చంద్రబాబు ప్రకటిచారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీల్లో ఒక్కటి అమలు చేయకపోగా మరలా అవే హామీలు ఇప్పటి చేనేత దినోత్సవం రోజున చెప్పడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు. జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన 14 నెలల్లోనే రెండు విడతలు.. నేతన్న నేస్తం ద్వారా మగ్గం ఉన్న ప్రతి ఒక్కరికీ రూ.48 వేలు పెట్టుబడి సాయం కింద 81 వేలమందికి అందించారని గుర్తుచేశారు. కూటమి అధికారంలోకి వస్తే నేతన్న నేస్తం ద్వారా ఏడాదికి రూ.24 వేలు అందిస్తామని చెప్పిన నాయకులు చేనతేలను దగా చేశారని విమర్శించారు.

ప్రలోభాలతో పార్టీని బలహీనపరచ లేరు

పర్చూరు(చినగంజాం): అధికార కూటమి పార్టీ బెదిరింపులు, ప్రలోభాలతో వైఎస్సార్‌సీపీని బలహీన పరచాలనుకోవడం అవివేకం అని వైఎస్సార్ సీపీ మార్టూరు, యద్దనపూడి మండలాల కన్వీనర్‌లు జంపని వీరయ్య చౌదరి, రావూరి వేణు బాబు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన విభాగం సంయుక్త కార్యదర్శి ఉప్పలపాటి అనిల్ చౌదరి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలను ప్రలోభాలకు గురిచేసి, వారిపై అక్రమంగా కేసులు బనాయించి భయాందోళనకు గురిచేసి టీడీపీలోకి చేర్చుకుంటున్న విధానం సరైంది కాదన్నారు. లక్కవరం సర్పంచ్ జెస్సీబాబు.. వైఎస్సార్ సీపీతో ఉంటూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 14 నెలల కాలం నుంచి పార్టీకి దూరంగా ఉంటున్నాడని తెలిపారు. టీడీపీ క్యాడర్‌తో అనుకూలంగా మెలుగుతూ వస్తున్నాడనే విషయం అందరికీ తెలుసన్నారు. అదే విధంగా చిమ్మిరిబండ సర్పంచ్ నాగరత్నమ్మ భర్త జంపని వీరయ్య కూటమి ప్రభుత్వం వచ్చిన దగ్గరు నుంచి టీడీపీతో అంటి పెట్టుకొని ఉంటూ వారితో లాలూచీ పడి



సమావేశంలో మాట్లాడుతున్న జంపని వీరయ్య చౌదరి తదితరులు

వారిలో ఒకరిగా మెలుగుతున్నాడన్నారు. నాగరాజుపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు దాసం హనుమంతరావుపై అధికార టీడీపీ రెండు కేసులు బనాయించి ఒక దానిలో రిమాండ్ విధించి భయపెట్టారన్నారు. దీంతో టీడీపీలో చేరేందుకు ముందుకు వచ్చాడని, ఇటువంటి కుటిల రాజకీయ ఎత్తుగడలు టీడీపీకి తగవని హెచ్చరించారు. పార్టీలో చేరికల పేరుతో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయాలనుకోవడం స్థానిక శాసన సభ్యులకు సమంజసం కాదన్నారు. మార్టూరు టౌన్ ప్రెసిడెంట్ అడక గంగయ్య, మైలా చిననాగేశ్వరరావు, చిన్నా నాయక్, తమ్మలూరి సురేష్ బాబు, మువ్వల రాంబాబు పాల్గొన్నారు.

చంద్రబాబు మోసాలు తెలుసుకోండి

పర్చూరు(చినగంజాం): ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయక పోగా రాష్ట్ర ప్రజలను తన బూటకపు మాటలతో మోసగించిన చంద్రబాబు నాయుడు పాలన తీరును గురించి ప్రజలందరూ తెలుసుకోవాలని వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు కఠారి అప్పారావు అన్నారు. పర్చూరు రెండో వార్డు, ఇందిరా కాలనీల్లో బాబుష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షుడు కఠారి అప్పారావు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. రెండు కాలనీల్లోని పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరిగి ప్రజలను కలిసి స్వయంగా చంద్రబాబు మోసాలను వివరించారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కన్వీనర్ అప్పారావు

చుండూరు నరమేధానికి న్యాయం జరగలేదు



నిరసన వ్యక్తం చేస్తున్న మాలమహానాడు నాయకులు

అద్దంకి రూరల్: చుండూరు దళిత నరమేధానికి 34 సంవత్సరాలైనా నేటికి న్యాయం జరగలేదని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు నీలం నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నీలం నాగేశ్వరరావు మాట్లాడుతూ చుండూరు నరమేధంలో అగ్రకుల హంతకులంతా నిర్దోషులైతే మరి హంతకులు ఎవరని ప్రశ్నించారు. చుండూరు దళిత ఉద్యమం సామాజిక, సాంఘిక సాంస్కృతిక ఉద్యమాలకు జన్మనిచ్చిందన్నారు. అనంతరం చుండూరు మృత వీరులకు నివాళులర్పించారు. మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దారా అంజయ్య, అద్దంకి నియోజకవర్గ, అధ్యక్షుడు అంకం కిరణ్ కుమార్, యానాది సంఘం అద్దంకి నియోజకవర్గం అధ్యక్షుడు ఆదినారాయణ, శ్రీనివాసరావు, బద్రి వెంకట్రావు, మాల మహానాడు జిల్లా కార్యదర్శి కాకుమాను మనుమంతరావు, సురేష్ వికాష్ తదితరులు పాల్గొన్నారు.

దళిత ఉద్యమ దిశను మార్చిన చుండూరు మారణకాండ

చీరాల రూరల్: చుండూరు మారణకాండతో దళిత ఉద్యమ దిశ మారిపోయిందని, ఆనాటినుండి నేటి వరకు సామాజిక న్యాయం కోసం ప్రశ్నిస్తునే ఉన్నామని దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మాచవరపు జూలియన్ అన్నారు. బుధవారం స్థానిక కార్యాలయంలో చుండూరు మృతవీరుల 35వ సంస్మరణ సభను దళిత మహాసభ ఆధ్వర్యంలో నిర్వహించారు. మల్లెల బుల్లిబాబు, దిలీప్ కుమార్, రత్నం, రేవంత్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ ఎంతో కీలకం

జె.పంగులూరు: ప్రతి ఒక్కరికీ విద్యార్థి దశ ఎంతో కీలకం అని, అది భవిష్యత్తుకు పునాది అని అద్దంకి రూరల్ సీఐ మల్లికార్జున అన్నారు. మండల పరిధిలోని కొండమంజులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు రేణింగవరం పోలీసుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. రూరల్ సీఐ మల్లికార్జున మాట్లాడుతూ విద్యార్థి దశలోనే అప్రమత్తంగా ఉండాలన్నారు. సమాజంలో జరుగుతున్న సంఘటనలపై ఎప్పటికప్పుడు అవగాహన చేసుకొని అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆదేవిధంగా బాలికలు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. మాదక ద్రవ్యాలు, రోడ్డు సేఫ్టీపై అవగాహన కల్పించారు. శక్తి యాప్ డౌన్‌లోడ్‌పై, ఇన్‌స్టాలేషన్‌పై, యాప్ ఉపయోగంపై అవగాహన కల్పించారు. ఎస్సై వినోద్‌బాబు, హెచ్‌ఎం అనిత, విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ మల్లికార్జున

ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌పై దాడి హేయం



పానెం చిన హనిమిరెడ్డి



యద్దనపూడి హరిప్రసాద్

అద్దంకి రూరల్: బీసీ నాయకుడు, ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్‌పై టీడీపీ రౌడీ మూకల దాడి హేయమైన చర్య అని అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి పానెం చిన హనిమిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో అన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని.. అందుకు పులివెందులలో జరిగిన ఘటనలే సాక్ష్యం అన్నారు. జెడ్పీటీసీ ఉప ఎన్నిల్లో గెలవలేమని తెలిసే టీడీపీ గుండాలు అరాచకాలకు పాల్పడుతున్నారన్నారు. ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై దాడి చేసిన టీడీపీ గుండాలపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని హనిమిరెడ్డి డిమాండ్ చేశారు.

పర్చూరు(చినగంజాం): వైఎస్సార్‌సీపీ రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షుడు, ఎంఎల్‌సీ ఆర్ రమేష్ యాదవ్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని పార్టీ సాంస్కృతిక విభాగం మాజీ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ యద్దనపూడి హరి ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కారులో ప్రయాణిస్తున్న రమేష్ యాదవ్‌పై నల్లగొండ పల్లి గ్రామంలో కారు అద్దాలు పగలగొట్టి దాడి చేయడం అతి హేయమైన చర్య అన్నారు. కక్ష సాధింపు రాజకీయాలు వదలి వేసి ప్రజలందరూ స్నేహపూర్వక వాతావరణంలో నడుచుకునేలా చూడాలని ఆకాంక్షించారు.

చీరాల: వైఎస్సార్‌సీపీ నాయకులపై దాడులకు తెగపడుతున్నారని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్నేటి వెంకట ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మెల్సీ రమేష్‌పై దాడికి తెగబడటాన్ని ఓ ప్రకటనలో ఖండించారు.

పాలనలో కూటమి వైఫల్యం



పోలూరులో బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీలో కూటమి వైఫల్యాలను వివరిస్తున్న గాదె మధుసూదన్ రెడ్డి

- ప్రజలను మోసం చేసిన ఘనత చంద్రబాబుదే..
- హామీల అమల్లో అంతా మోసం
- నియోజకవర్గ సమన్వయకర్త గాదె మధుసూదన్ రెడ్డి

యద్దనపూడి: పరిపాలనలో కూటమి ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త గాదె మధుసూధన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని శ్యామలవారిపాలెం, పోలూరు, వింజనంపాడు గ్రామాల్లో బాబు ష్యూరిటీ- మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మండల కన్వీనర్ రావూరి వేణుబాబు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సీఎం చంద్రబాబునాయుడు చేసిన మోసాలపై ప్రజలకు క్యూ ఆర్ కోడ్ ద్వారా వివరించారు. గత ప్రభుత్వ హయాంలో జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని అమలుచేసి ప్రజల మన్ననలు పొందారన్నారు. ప్రస్తుతం కూటమి పాలనలో చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుపరచకుండా ప్రజలను నయవంచన చేశారన్నారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తామని హామీ ఇచ్చి నేడు అరకొర ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. 18 ఏళ్ల నిండిన మహిళలకు రూ.1500 ఓ ఒక్కరికీ రాలేదన్నారు. అలాగే రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక అల్లాడిపోతున్నారన్నారు. పొగాకు, మిర్చి రైతులు ఇప్పట్లో కోలుకునే పరిస్థితి లేదన్నారు. రైతులకు ఎరువులు దొరకకుండా బ్లాక్ మార్కెట్‌లో వెళ్లే పరిస్థితి నెలకొందన్నారు. నాడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతులను ఆదుకునేందుకు ఆర్బీకే వ్యవస్థ రూపొందించారని, ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేయటంతో పాటు ప్రతి పంటకు గిట్టుబాటు ధరలు కల్పించి రైతులను ఆదుకున్నారని గుర్తు చేశారు. రాష్ట్ర యువజన సంయుక్త కార్యదర్శి ఉప్పలపాటి అనీల్, వాణిజ్య విభాగం అధ్యక్షుడు మువ్వల రాంబాబు, జిల్లా అధికార ప్రతినిధి బండారు ప్రభాకరరావు, మార్టూరు మండల కన్వీనర్ వీరయ్య చౌదరి, గంగిరెడ్డి కృష్ణారెడ్డి, దొడ్డా రవి, గనిపిశెట్టి రామకృష్ణ, ఖాసింవలి, తూబాటి బాలకృష్ణ, రామ్‌లక్ష్మణ్, మైలా నాగేశ్వరావు, పులగం చందు, నక్కాపోతిరెడ్డి, తమ్మా అమ్మిరెడ్డి, గొర్రె సురేష్, సవరపు వందనం, మన్నెం రాంబాబు, దన్నవరపు శ్రీనివాస్, నల్లపునేని వేణు, నరేంద్ర, యన్నం శ్రీను, బొందు ప్రకాష్, నల్లపునేని వీరయ్య, సవరపు నాగరాజు, షేక్ బుడే పాల్గొన్నారు.